

# గ్రహణం

[కథానిక]

•

= శ్రీ జీవనశర్మ -

"భాయీ ఫరీద్, ఈ వేళ శలవు. రాత్రికి చంద్ర గ్రహణం. సాయంత్రం ఏడుగంటలబండిలో వైజాగ్ వెళ్లి సముద్రస్నానం చేసివస్తాము మారామం గాడు, నేనున్నూ. మళ్లీ రేపు ఫస్టుపేసింజరులో వచ్చేస్తాము. నువ్వు రేపు కొంచెం ఎర్లీగా లేచి కూలీల మస్తరు తీసుకో. అంతే. యింతలో నేనూ వచ్చేస్తా" నన్నాను. అందుమీద వాడు "బాగుంది మోహన్ భాయీ. మీ హిందూస్ బ్రూట్స్. సముద్రస్నానం యేమిటి! నువ్వు చదువుకున్నవాడివికూడాను. గ్రహణంనాడు సముద్రస్నానం చేస్తే ఒళ్లు బంగారం అవుతుందివోయ్? యేదో పదిమంది ఆడాళ్లు స్నానం చేస్తుంటే మసక సీకట్లో మజానూసింద్‌కి వోయ్, నాకి తెల్సు. మంత్రాల్ గింత్రాల్ సదివేదీ లేదు, ఏమీ లేదు." అని ఆగి అదోలా కొంటెగా కన్నుకొడుతూ "నేనూ వచ్చేందికి సూస్తున్నాన్ భాయి-యెలాగా" అన్నాడు. "చాల్లేవోయి, తురకసన్నాసీ! నీ కెందుకు గోకులాష్ట"మన్నాను. కాని, ఉహూ, వాడు ఊరుకోలేదే! "అరే, మీ భ'మ్మర్లు మడిగామంఛాలో మూట ఖట్టింది మాకూ కొంచం యిచ్చ్వండోయి. నేనూ కూస్తాను. నేన్కూడా కంఫర్డు, మఫ్లర్ అంతా సిద్ధం చేసివచ్చా"నన్నాడు. "ఛచ్చానురా భగవంతా! యీ తురకగ్రహణం పట్టేగాని విడుపుండదు. పిల్లిని చంకబెట్టుకున్నట్లు వీ డెందుకురా" అనుకున్నాను. కానైతే ఏమనలేక, సరే కానీ అన్నాను. ఇంతలోకి మారామం గాడు గైబైపోయాడు. పదండని స్టేషను వేపు నడిచాం. లక్కీగా ఫరీదుగాడన్నాడుగదా-"భాయి, కొంచెం నంబర్ టూకి వుంది." అన్నాడు. నేనుకూడా ప్రౌడ్‌గా "అరరే, గ్రహణం భాయి! మించిపోతుంది. నడుస్తూంటాం రా"అన్నాను. వాడు పోయాడు. "సైతాను వదిలిందిరా బాబూ, హుషారు చె"య్యన్నా మారామం గాడితో. ఫరీదో అన్నాడు వాడు, పాపం, అమాయికంగా. "వాడే వస్తాడు. లేకపోతే పోతాడు. పదరా" అన్నాను. కిక్కురుమనకుండా నడిచేడు మారామం. అదృష్టవశాత్తూ ట్రెయిన్ ప్లాటుఫారమ్మీద నిలబడీదా అన్నట్లు మెల్లిగా ఆగుతూంది. "పదరా, బండెక్కు" అన్నా మారామంగాడితో. వాడింకా "ఫరీదో"అన్నాడు. నేను చించుకుంటూ "వాడికోసం వుండిపోతావేంటి? ఇంతకీ తురకముండావాడి కెందుకు తొందర?" అన్నాను. రైలెక్కేశాం. బండి కదిలిపోయింది. జనసమ్మర్దం జాస్తీగా వుంది. జాగా చూసుకునే సరికే 'వాల్టేర్' అన్నారు. పైకిచూచా. నిజమే. గేటు దగ్గరకి చేరవగాచేరుకుని రామంగాణ్ణి యీడుస్తున్నా. బండి ఆగింది. గమ్మున దిగేశాం యిద్దరమూనూ. మాకు టిక్కట్లు లేవుగదండీ. ఇహ కిర్లీ,

సోడా, సిగరెట్ వగైరా సరంజాసేకరణకి బయల్దేరాము. యెప్పుడు పోయాడో మారామంగాడు, ఎక్కడికి పోయాడో - కనపడడు. తెగవెతికా. స్టేషను ప్లాటుఫారంఅవతల చివర యెవరో గలభాపడుతూంటే చూడడానికి పోయాడు. ఇహ నాకు వాణ్ణి కనుక్కోడం సీతాన్వేషణకి హనుమంతుకైనంత పనైంది. ఎలాగైతేం కనుక్కున్నా. రైలుడిపార్చరుటైముకి గ్రహణశంక పట్టేసిందేమో - నిప్పులు గక్కుకుంటూ పోతున్నాది. అక్కడి గొడవలో మా కాస్టార్టింగే తెలియలేదు. వెధవ బొగ్గుబస్సులే నయం. గంటముందు నుంచి స్టార్టింగు తెలుస్తుంది. పోనీ అన్నాను. రామంగాడికి కొన్ని రానిచ్చాను. నేను కొన్ని స్వీకరించాను. దాంతో పురుషప్రవరుణ్ణాయి ఆక్ఫుట్ బెస్టన్నాను. రామంగాడు వెనకా, నేను ముందున్నా. తోవగడవలేదు. అదృష్టవశాత్తు- చావులమదుం దాటేసరికి ఓ అగ్రహారబ్రాహ్మణసంఘం తగిలింది. సంఘం అంటే పంచాయతనే అనేనా కాదు. శుద్ధత్రయం- ఒకటి నేను సుమా అని చిరకాలసమాశ్రితస్వేదప్రదరామోదం జల్లుతూన్న ధావళీ తొంగి చూస్తున్న దర్భాసనకట్ట- చిన్న గావంఛాకురివేయబడి వేలాడుతున్న పెండ్లి ఝూరీ, నెత్తిన మూడుపరకలో తక్కువో లెక్క తెలీలేదు-పిలకా, చేతులో కర్రా—రివటలాంటి శాస్త్రిలుగారు. ఆ వెనక మారుగట్టుపంచ మడిపొత్తుపంచ చుట్టిన చంకలోమూట. విడిపోయిన జుట్టు ముడివేసుకోబోతూంటే చేపట్టు దప్పి సగం జారుతూంటే ఉహూ అని విసుక్కుంటూన్న నలభైయేళ్ల ముత్తైదువ అనుకుంటా. ఇహ మూడు. ముసుగు. యెత్తయిన పైట-బోదెల్లా వున్న గుత్తమైన ఉత్త కాళ్లూ నడుస్తున్నాయి. కాలుని వేయిరా రామం అన్నాను. వాడు యీడిగిలబడుతూనేవున్నాడు. నానడకా బరువెక్కింది. పట్నంలో హైరోడ్డు విడిచి సందులంట పోతూంది యింజను. అంటే ఆస్పత్రిదిబ్బ యెక్కుతూంది. ఆ లూపుకే మాబోగీకూడా స్టీరైంది. నాచురల్ గాను. యెక్కుడు అయిపోయింది. టౌన్లో కొంచెం స్పీడు రేజైంది. కాని కొంచెంసేపులో నెంబరు త్రీ బోగీ డిటాచై రోడ్డువార ఆగింది, నేను నంబరు త్రీ అయ్యాను. ఒక పదిగజాలు నడిచాను. అక్కడ డోహమలుపుదగ్గర నేను తప్పుకుని మా రామంగాడికి నా స్థానం యిచ్చా. బండి సాగింది. జాలారిపేటడౌను చేరింది. యింతలో వెనకటి నెంబరు త్రీ దగ్గరగానిచ్చి దగ్గా. దాంతో మెల్లగా యేవూరన్నా. ఆవిగ్రహం అనుగ్రహంగా తమాయించి ముఖందగ్గర చూసి "మీ దేవూ"రంది. "రాంపురం" అన్నా. అంటే సీతంపేట అండి. సముద్రస్నానానికా అన్నా. యేదో వూసుపోక అని సమాధానంవచ్చింది. యేంస్నానంవో అన్నా. "నాబతుకు సముద్రంకంటె యిది గొప్పదిగాదు. నా జన్మ కదే చా"లంది "ఏం" అన్నా. డైరెక్టురిప్లయి రాలేదు. మౌనంగా సైడుబైసైడు స్లోరేస్ సాగిస్తున్నాం. ఏవో ఒకటిరెండు జీవాలు మమ్మల్ని తప్పించుకు నడిచాయి. కాని విడ్డూరంగా కనపడలేదుగాబోలు. మూగజీవా లవి. మెల్లిగా నే నొక్కర్తినీ యింటి దగ్గరుండడం యిష్టంలేక పోరితే మానాన్నతో వచ్చానంది ఆధ్వని. ఆహాఁ అన్నాను. అంతలో ఆగి "మీరు రెండు అరటిపళ్లు కొనిపెట్టం"డని కప్పుకున్న దుప్పటి పైకెగేసి పోకముడిదగ్గరగాబోలు దాచిన డబ్బు విప్పి తీస్తూ నా వేపు చూస్తూంది. "అక్కర్లేదు. నే నిస్తా"నని చొరవచేసి ఆ మెచేతులకు తాకి వారించాను. "ఊఁహూ, సరే"నని ముసిముసినవ్వుతో "పదం"డంది. బ్రేకు లాషై బండి స్టార్టయింది. మేమూ జాలారిపేట చివర కొచ్చేశాం. ముందు బ్రెయిక్ హాల్టయివుంది. అల్లంత దూరంనుంచే "సుందీ-" అని అరుపొచ్చింది. అరిగిపోయి బిరుసెక్కిపోయిన ఆడగొంతు. "ఆఁ" అని ఆవిగ్రహం ముందుపోయింది. నే తగ్గా. నడుస్తున్నా అడుగులెక్కెడుతూ. ఇంతలో ఆగొంతే "యెక్కడికొచ్చినా బాగానేవచ్చిం దీదిక్కుమాలిన సంత- అయితే దూరంగా తగల"డంటూ గర్జించింది. నేను హడిలాను, రామాన్ని పిలిచి "ఒరే నావంట్లో బాగులేదు. చలిగా వుంది స్నానం చెయ్యను. తాతగారితో పోయి నువ్వు చేసిరా. నే నదుగో" అని చూపుతూ "ఆ యిసకదిబ్బమీద కూచుంటాను రా." అన్నాను. వాడు పారిపోయాడు. మందలో కలిసి పోయాడు. నేను మెల్లిగా ఘర్లాంగుమూరాన్నున్న దిబ్బ జేరేను

ఒక్కడినే. అటేపు ఖాళీగానే వుంది. వెన్నెల పాలొలకబోసినట్లుంది. చూస్తున్నాను. యేదో తెల్లని రూపం నావేపు వస్తూంది. నాగుండెలు వేడెక్కినాయి. ఆ మసుగు దగ్గరయింది. "ఎవ"రన్నా. "మీరా" అంది. "ఏ మిలా వచ్చా"రన్నా. "ఈచల్లో స్నానం యెవరుచేస్తారని అలా అన్నాను అంతే" అంది. "సరే. అయితేచూచో" అన్నా. ఆకాశంవేపూ, చంద్రుడివేపూ చూస్తున్నాం. ఓ చిన్నమబ్బు చంద్రుడిదగ్గరైంది. ఇదుగో అని ఆవ్యక్తి దగ్గరై "గ్రహణమే కాబోలు" అంది. ఆ మెగుండెధ్వని నాకు వినిపించింది. నా గుండె ప్రతిధ్వనించింది. "ఊఁ"అని నిదానంగా చూస్తున్నా. ఇంతలో నాకళ్ల కడ్డంగా చెయ్యిసెత్తినది వచ్చి. "అదిగో పడుతూం"దని ధ్వనించింది. ఔనన్నా ఏవో యిదిగా. నిజంగా గ్రహణమే. చుట్టుప్రక్కలకు చూచా. వెన్నెల మసగ్గావుంది. నాకు వెచ్చగా యేదో తగిలింది. సగంపైగా గ్రహణం పట్టివుంది. క్రమంగా చీకటి హెచ్చింది. ఓ పావుగంట. మళ్లా వెలుగు హెచ్చడం మొదలుపెట్టింది: "గ్రహణం సరా"అందాధ్వని. "యిక విడుపే" అన్నా. అప్పటి వెన్నెలలాగే తెల్లబోయిం దామొహం. చెమట బిందువులు మొహమ్మీద అవుపించాయి. నానొసలు చెమట నాకు చల్లగా కనిపించింది. మసగలో మా రామంగాడు వస్తున్నాడు. రోడ్డుమీదికి జారింది చంద్రుడి ప్రక్క మబ్బులాగ. రామంగా డొచ్చి "యిహ సరేనా బావా" అన్నాడు. "అయిపోయింది పదరా, పోదా"మన్నాను. దార్లో యేదో కొందా మన్నాడు రామంగాడు. "కావలిస్తే కొనుక్కో" అన్నా-ఒక అణా యిచ్చేసి. నాకు వాడి ధ్యానం యేమేనా వుంటే గాదూ. యేదో కలలోలాగ అడుగులుపడుతున్నాయి. ఏవో ఆలోచనలు. ఏం జెప్పగలను? ఆ తీయని పలుకుల్లో, ఆ మెత్తనలో, ఆ సంతుష్టిలో యీదుతూ ఊపిరిసలపక, "పేరేనా అడగలేదూ" అన్నా గట్టిగా. మా రామంగాడు "ఎవరి పేరు బావా" అన్నాడు. "ఫరీదుగాడురా" అన్నా. "ఫరీదుపేరు యెరగవేమిటి? అడగడ మెందుకు" అన్నాడు. "కాదురా"అని సర్దుకొని యిదేం గ్రహణమో తెలియక పేరడగలేదన్నా. కాబోసని వూరుకున్నాడు పాపం వాడు. మళ్లీ కల్లుముంత కీగలుమూగినట్లు ఆలోచనలు మూగుతున్నాయి. యింతలో "వాల్టేరుస్టేషను కొచ్చాం బావా" అన్నాడు. నిద్దరోతున్న నాకళ్లు విప్పా. నిజమే...బండెక్కాము. యింటికి చేరాం. తెల్లారిపోయింది. పక్కమీద చేరవాలేను. అంతే. "ఇప్పుడు పడకేంటి? లే" అంది మా చెల్లెలు. విసుగ్గా "గ్రహణం స్నానం చెయ్యడానికెళ్లాను. బడలిక. లేప"కన్నా.

## ౨

పదిగంటలైంది. లేచా. మా చెల్లెలు కాఫీ తెచ్చింది.

యిల్లాలు "రాత్రి గ్రహణం పట్టింది. స్నానమేనా లేదు. అసలు మొహఁవేనా తోలుచుగోకుండా కాఫీ యేంటే" అంది. నాగుండె యెందుకో ఝల్లుమంది. లేచి దంతధావనసంస్కారం లఘుమార్గంగా తేల్చేసి, కాఫీగళాసు ఖాళీచేసి వాకట్లోకి చూచా. నీడ లప్పుడే దగ్గిరకొచ్చేస్తున్నాయి. వొళ్లు విరుచుకుని లేచి, పైని తువ్వాలు వేసుకుని, ఫరీ దేమయ్యాడా అని వాళ్లయింటి కెళ్లా. మధ్య రామశాస్త్రిగారి ఇల్లొక్కటే. ఆవలదే వాళ్లిల్లు. అంటే యిరుగూపొరుగే - మూడో యిల్లు మరి. గేటుగా వున్న తడిక నెట్టిచూచా. ఫరీదు చెల్లెలు చాందుమాత్రం ఒక పురిటిపిల్లకు సంరక్షణ చేస్తూ అవుపించింది. నన్ను చూచి లేచిపోయింది. చాందుని చిన్నప్పటినుంచీ యెరుగుదును. 'చంద్రీ' అని మా చనువుగానే వుండేది. అయితేయేం, పద్దెనిమిదేళ్లొచ్చాయి. కలకత్తాదగ్గ రేదో పని దాని పెనిమిటికి. అంతా పదిరోజులైంది. అక్కడ అల్లర్లలో ఆమెభర్త తెగిపోతే యిక్కడ కొచ్చేసిందిట. యీ మధ్య నాకళ్ల బడక పోల్చలేకపోయాను. నిజమే. కాని, "అన్న మస్తరికి రొమ్మిండు" అని చెప్పిన గొంతు పోల్చాను. అయితే, యెందుకో పలకరించి విశేషా లేమిటని అడిగి తెలుసుకోలేదు. మనస్సేమిటో యింకా తొలినాటిరాత్రి కలల పొలిమేరల్లోనే తిరుగుతూంది. సరే అనిమాత్రం అనేసి పనిమీదికే బయలుదేరాను. ఊరుదాటి పదిబారలు వెళ్లేను. ఫరీదు యెదురయ్యేడు. అల్లంతదూరంనుంచీ

"భాయి, వీాది మంచిగ్యాణం బట్టింది. నాకి వచ్చే దాన్కి యీాల్లేకపోయింది భాయీా, ఛమించు" అన్నాడు చిన్నమొహంతో. దాంతో నేను సర్దుకున్నాను. "మా బలేగా చేశావులే ! మీా తురకమతానికి గ్రహణం యేంటని నా కసలు తెలిసుండీకూడా పోనీ వస్తే-చూస్తే నీకూ బుర్రకెక్కుతుందేమో కొంచెమని చూశా. కనిపెట్టుకుని చూసి చూసి విసుగెత్తిచచ్చాను. ఇహా నేమైతేగానీ బం డెల్లిపోతూందని పోయాము. యెంతమజాగా వుందనుకున్నావు" అని విసుగుదల, కోపము, వ్యధికరణం ముప్పిరిని జమాయించాను. దాంతో వాడూ కొంచెం తాజాపడి మళ్లీ మొదలుపెట్టాడు. అదంతా "అలా వొచ్చింది భాయి. విను, సెప్తాను. ఆ సెట్టుకింద కూకుందాం పద" అన్నాడు. యిద్దరం చెట్టుక్రింద కూచున్నాము. వాడిలా చెప్ప మొదలెట్టాడు: "భాయీా, మీాతో సెంబరుటూ చెప్పి వచ్చేశా. ఆ వరకలో కూకున్నా. సిన్నసీకటి. యెవురో సిన్నతట్ట సెత్తిని తెచ్చి ఆ యిసికదిబ్బమీాన బొమ్మర్లించి యెందుకో అటుకూ యిటుకూ సూస్కుంటూ యెల్లిపోయింది. దానికి పోనిచ్చి యేటో సూదామని యెల్లా. తెల్లగుడ్డ, గుమ్మడికాయమూట వుంది. యిప్పి సూశా. నువ్వు శెప్పితే నమ్మ భాయీా. గుండె దడదడా, దడాధడా కొట్కుంది. కాలు హూణికి పోయాయ్. సిన్నబిడ్డ వుంది! సూశా. భత్కి వుంది. సిన్నగా మూల్గుసేత్తుంది. సెయ్యి వొణికింది. ఘట్టిసే సుక్కని పట్టుకుని యింటికి సేరి మాచాందిక్కి చెప్పా. అదీ, భాయీా, యేడ్సేసింది. నువ్వు నిజంగా నమ్మ. భయ్యా దూద్ లావుకరేక్కి సెప్పింది. యెల్లా. యెవుర్ని అడిగేది ? నివ్వ్వా లేవు. తిర్గితిర్గి ఒకమణిషిపా త్తెచ్చా. సాల్వంది మాచాందీ. మళ్లీ యెల్లా. రాత్రెల్లా నలమారు తిర్గాను భాయి. మాచాంద్ దాన్కి పెస్తాను సెప్తాది. నాకీభి వంతోసం. యెవుర్కి సెప్పకూ భాయి. చాలా మంచిది మీా గ్యానం." అని వెర్రి ఆవేదనతో చూస్తూ అంటున్నాడు. ఆ ఆవేదన చూస్తుంటే నాకు మాట లేదు. ఎలాగైతేనేమి, "చాలు, మహాగొప్ప పని చేశావు. పద" అన్నాను. వాడి ఆ వుత్సాహమ్మీద నీళ్లుపడ్డట్టయింది. మూగగా ముందు నడిచాడు. నేను అనుసరించాను. అయితే, కామన్ సెన్సు ఖాళీ అయింది. యింతలో యిల్లు చేరాం. ఫరీదుగాడు నా చెయ్యి పట్టుకొని "భాయి, యెవ్వరికీ తెల్నీకు. నీకు సలాం సేస్తా. మాచాందీక్కి పానం భాయి." అని కన్నీటితో చెప్పడంతో బ్రేకుస్ ఆఫ్ అయిపోయిన డైనమోలాగ నా బ్రెయిన్ ప్రారంభించింది పని. "యీా దుర్మార్గపుపని యే ఛండాలుడు చేశుంటాడు? ఆ పశువు స్త్రీ సహజమైన మాతృహృదయకోమలత్వం చచ్చిందే! నయం, చంపేశిందిగాదు! అవును, ఆ పనికి సాహసం చాలదు. కాని యేంజేస్తుంది, సంఘానికి వెరిచి చేసుంటుంది. దిక్కుమాలిన సంఘం ! కుంతివంటిది కులదీపకుడైనవాణ్ణి కూరాకులో ముల్లులా తీసిపారేసుకుంది. అహల్య ఆ ప్రణయపుటుడుకుతో మాతృప్రేమ మసిచేసుకుని పుత్రద్రోహం నెత్తిని రాసుకుంది. యీా సంఘపు ఛెళుకు సహించలేరు. యెవరైనా యింతే. కాని, యీా ఫరీదేంటి? వాడి కనికారహృదయం, ఆ చాంద్‌లో బయలుదేరిన తల్లిప్రేమతరంగం. ససవ సంఘం మావాళ్లలో ఒక్కరికీ లేకపోయిందే? వీళ్లంటి దేవుళ్లు మాసంఘంలోవాళ్లే అనుకుంటే యెంత గొప్పగా వుంటుంది, యెంత ఆదర్శంగా వుంటుంది? మాబంశరాళ్లకేనా పదునెక్కుతుందేమో !" అనే మొదలైన ఆలోచనలు ఆ తొలినాడు సముద్రస్నానాల రేవులో మలగడానికి ముందుకు విరుచుకుపోయ్యే ప్రజాతరంగపంక్తిలాగ, ముంచేస్తాం లోకాన్నని యీాసుపాసు లేకుండా పడుగూ పేకగా ముందుకొచ్చి విరుచుకుపడే మహాతరంగాల్లాగా హోరెడుతున్నాయి నా బుర్రలో. గ్రహణంలో మలగిపోతూన్న చంద్రకళలాగే నాకౌగిట్లో నలిగిపోతున్న ఆ అజ్ఞాతవ్యక్తిశరీరంలాగ వుక్కిరిబిక్కిరైపోతున్నాయి. గ్రహణం విడుపుచూపుతోపాటు తెల్లబోయిన మొహంతో తేలిపోతూన్న కళ్లతో వెళ్లిపోతున్న ఆవ్యక్తివిడుపువలె. అనుకోకుండానే మాయింట్లో రామంగాడి పిలుపుతో విడిపోయి చప్పబడిపోయాయి. యింట్లోకి పోయాయి. కాలం యీాతలపులను దూరంగా దొర్లించేస్తుంది. మనోదృష్టి దెసను. యాదస్తురేఖలుగూడా మాసిపోయి యెన్నో కొత్తచుక్కలతో నాలుగు ఋతువులు నడిచిపోయాయి.

## 3

కరువుకి గ్రహణా ల్లావంటూాతు. మళ్లా మరోగ్రహణం!

అయితే సూర్యగ్రహణం. మహాగొప్పగ్రహణమని మావాళ్లు, రామశాస్త్రీ, పెళ్లామూను. వీరేంటి, వారేంటి, బళ్లుగట్టుకు వెళ్లిపోయారు. సరిగా మూడుగంటలకిపట్టు. ఇంకా పండెండే ఆయింది. నేను యింటికా వుండి పోయాను. పగలు గ్రహణంలో మజా యేముంటుంది గనక ? యింతకీ పొలంబోయాను. ఫరీదింట. చాంద్, ఆమెదగ్గిరగానే మాపొరుగురామశాస్త్రికూతురు మీానా కూర్చుని మాట్లాడుతున్నారు. ఆప్రక్కనే ఫరీదు యేం చేస్తున్నాడో. తెర అడ్డం. యేం దెలుస్తుంది? వీళ్ల గొడవ వీళ్లది. "మీానమ్మ, మీాయాశారాలు శాన కట్టేవమ్మ. మీాకు యీావొయిసులో..." అంది చాంద్ బీ. మీాన మొగం వాల్చుకుని "యేంజెయ్యను చందూ. నారాత" అంది. ఒక్కతుణ ముండి, మొగంవాల్చు కునే, నీళ్లతో బరువెక్కిన కళ్లతో, బొంగురుపోయిన పాతతంబురాతీగనాదంవంటి ధ్వనితో "నా కారోయేట పెళ్లిచేశారు. నే నీడేరేసరికి మాయింట్లో పెద్దగోల అయింది. యెప్పుడో కూడా తెలీదు". "ఇప్పుడెన్నేళ్లుం టాయి" అంది చాందు. "దిబ్బన్నేళ్లు! యెందుకు ? యిరవై" అంది బరువుగా మీాన. "పాపం! మనసు నిల్దం కట్టవే"-అంది చందు. ఉయ్యాల్లో పిల్లడు లేచాడు. చందు లేచి వెళ్లి తీసుకొొచ్చి "పాలెత్తా. యెత్తుకో" అంది. మీాన అందుకుంది. యెందుకో వళ్లు ఝల్లుమంది. కొత్తగాబోలు. పిల్లాడిని కాళ్లు చాచి పండబెట్టుకొని ఆ బుగ్గలూ, బోసినోరూ చూస్తూంది. చెమ్మగిల్లిన కళ్లతో. చందు పాలు తెచ్చి- "నివ్వు పట్టమ్మ" అంది. అదో యిదిగా తోచినా, యేమీా అనలేక సర్దుకుని పాలుపొయ్యడం మొదలెట్టింది. పూర్తవుతూంటే "మీానమ్మ, నీకు బిడ్డలకి యెత్తి పాలు యివ్వడం బాగానే వచ్చునే!" అంది. నా కంత అదృష్టమా" అంది మొగం పక్కకి తిప్పుకుని. ఒక కన్నీటి చుక్క బిడ్డమీాద పడడం చూచింది చాంద్. పాల పూర్తయింది. కూర్చోబెట్టింది. తేన్చిన పిల్లడి గుండె చేత్తో రాస్తూ "పిల్లడు బాగుంటాడే. కాని మీాలో యింకా అన్నం పెట్టరా? ఆ అన్నంతోటే బావుంటా"రంది మీానా. "అవునమ్మ, యిది మా ఆసారం కాదు. మా అన్న శానసుట్లు కూడెట్టమంటాడు. కాని నాబుద్ది యేరు." అని దగ్గరసా వచ్చి చెవిలో మెల్లగా "ఇది నా పిల్లోడు కాదు. మా ఫరీద్ కి దొరికిండు. ఎవుడో యేటో! మన కెందుకని పాల్తోనే పెత్తన్నా." నంది చాంద్. మీానమొహాన రక్తం ఒక్కసారి యింకిపో యింది. "యెన్నాళ్లయింది" అంది. "ఇదిగో ఎనిమిదినెల్లల్లిపోతే. కిందపాలి గానం బట్టదా, అప్పుడు" అంది. మీానమ్మశరీరం కంపిస్తూంది. కళ్లంట నీళ్లు కారుతు న్నాది. చెమటపోస్తుంది. "చందూ, పోతా. జ్వరం వస్తూంది" అని లేవబోయింది. కాని చాంద్ "ఇదేంటో వింతగా వుందే" అని తన లోతు తెలియకుండానే ఒళ్లు తట్టిచూచి-"నేడే జరం. తల్నొప్పికి మందిత్తాకాని యెటింతలో యిలాగయ్యే" వంది. మీానమ్మ మరచిపో యింది పరిస్థితి. ఆవేగముతో "చందూ, నువ్వు పెంచు" అంది. "ఏం, ఏటి" అని వింత ఆశ్చర్యముగా చూస్తూ చేయిపట్టుకుని అడిగింది మీానని. మీానమ్మ యేమో చెవులో చెప్పింది. చందు వింతగా వింటూ-"అలాగా, మీా పొరుగుమోహనా" అంది. తెరవతల ఫరీదు విన్నాడోయేమో, నిద్రలేచినట్లు వళ్లు విరిచి మూలిగాడు. మీాన పారిపోయింది. అప్పటికి రెండుగంట లయింది. ఫరీదు లోపలి కొచ్చేడు. చాందు విషయం అన్నతో చెప్పింది. ఎందుకో కీచులాడారు. నా నివ్వనంది చాంద్. "సరే, ఆ లొప్పుకోకపోతే తప్ప" దన్నాడు ఫరీదు. పైకిపోయాడు. మరికొంతసేపుపిదప ఫరీదింటనే తెరకు ఒకప్రక్క చిన్నకుర్చీలో కూచున్నాను. ఫరీదు నిలబడ్డాడు. "పోవాలిరా. అవతల గ్రహణంవేళైపో తూం"దన్నాను. "ఉండోవ్వోయి, పడతాది గ్యానం. అప్పుడిది రాత్రిగ్యానం, యిప్పుడు పగలుగ్యానం. తొందర యెందుక్క" అంటాడు. "ఎందుకు పిలిచావో చెప్పు." అని తొందరచేశాను. "అరేభాయి, పట్టీ గ్యానం మీా యింటిక్క మా యింటిక్కపడతాది. ఇక్కడ సూడవోయి" అని వేళాకోళపు సతాయింపుతో అంటే నా కొళ్లు మండుకొొచ్చి, "నీ మొహం! మా యింటికీ మీా యింటికీ పట్టడ మేమిటి? సూర్యగ్రహణం లోకమం

దరికీ పడుతుం" దన్నాను చికాగ్గా. "అరే భాయి, యిది అచ్ఛాగ్యానంవోయి. మనిల్లకీ పడతాడివోయి." అంటున్నాడు. వాడి శకం నాకేం అర్థంగాలేదు. యింతలో తెర యెత్తుకొని ఆకిందనించి ఒక యెనిమిది నెలల బాలుడు డేకివస్తున్నాడు. ఫరీదు కొంటెగా నవ్వుతూ "అయ్యో పంతులూ, సూడవోయి నీ మొకం. గ్యానం యిక్కడ పడుతూంది" అన్నాడు. యేమో ఎలెక్ట్రిక్ షాకులాగు తగిలింది. సొమ్మసిల్లి పోతూ వెర్రిగా చూస్తున్నాను. ఆ పాకివస్తున్న నా చిన్ననాటి ఫోటోకి జీవం వచ్చినట్లు. ఫరీద్ రెట్టించాడు. "సూడువో నీమొకం! గ్యానం యిది మా యింటికి పట్టింది" అన్నాడు. నా ఊహాలు సలప లేదు. "ఇది మనయిద్దరిల్లకీ పట్టాదివోయ్" అన్నాడు తిరిగీ రెట్టించి. తెల్లబోయి చూస్తుండగానే తెర తొలగించాడు. నాచూపులు నేలకి పోయినాయి. అవతల నాలాగే క్రిందచూస్తూ మధ్య క్రీగంట చూస్తూంది మాపక్కింటి రామశాస్త్రి విధవకూతురు మీనమ్మ. ఫరీద్, చందు యిద్దరూ హాయిగా నవ్వుమొహాల్తో మమ్మల్ని చూస్తున్నారు. మీనయేమోగాని నాకు కాళ్లక్రింద నేలలేదు. కంప్లీట్ జీరో అయిపోయింది 'నా'అంతా. "పంతులూ, పంచాంగం సూచి సెప్పవోయి యిదేం గ్యానంవో. నీకే క్రెడిట్టు సెప్తాను" అన్నాడు. ఊహూ, నాకు మాటగాని, స్పృహగాని వుంటేగాదూ! "అరే పంతులూ, మా-మన గ్యానాలీక్ఫలం యెవురిదివోయి?" అన్నాడు. "నాది" అంది చాంద్. "నాది" అన్నాడు ఫరీదు. తలెత్తి శూన్యంగా వాళ్ల నవ్వులోని కొంటెతనానికి భయపడి, పెదవులు కన్నీళ్లతో తడిచేసుకుని "మీదే" అన్నా. వెంటనే మీన"కాదు. మందీ" అంది. బస్సు! మా మూగతనానికి, వేదనకి గట్లు తెగిపోయాయి. ఒకరినొకరు చచ్చిబతికినవాళ్లలా చూచుకుంటున్నాము. ఫరీదన్నాడు-"భాయి, యిది మా అల్లాకి తెల్సు; యీాలకి తెల్సు. నీకూనాకీతెల్సు. రచ్చించుభాయి. మాచాంద్కి బతికిందికీ యిలా పోనీ" అన్నాడు దీనంగా. "ఏమైనా నానివ్వ"నంది చాంద్ ధీమాగా. "పోనీ నువ్వే పెంచు. నన్ను చూచుకుంటూవుండనీ" అంది మీన. ఒంటెంట పొగల్లొస్తూన్నాయి. హారేరాం అన్నాడు యీ నాస్తిక పశువు. అల్లాహో అక్బరన్నాడు అమాయికపు ఫరీదు. జైహింద్ అన్నారు కొంటెగా మీనాచాంద్‌లు. అయితే యీ కుర్రాడిపేరు? 'మోహన్‌చంద్ మీనా మియ్యా' అందామా? అన్నాడు ఫరీదు. సమాధానం చెప్పకుండా తల వంచుకొచ్చేశాను యింటికి- నేనేం చెప్పగల్నంతకంటే?